సిరిసిల్ల టౌన్ పోలీస్‌స్టేషన్‌లో వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు

- గంజాయితో పట్టుబడిన నలుగురి అరెస్ట్
- 4.7కిలోల గంజాయి, 30గ్రాముల చాక్లెట్స్, నాలుగు ఫోన్లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఎస్పీ అఖిల్ మహాజన్

తెలంగాణచౌక్, జూన్ 28: ప్రభుత్వ నిషేధిత గంజాయిని ఎవరైనా సేవించినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ అఖిల్‌మహాజన్ హెచ్చరించారు. గంజాయితో పట్టుబడిన నలుగురిని అరెస్ట్ చేసి, శుక్రవారం సిరిసిల్ల టౌన్ పోలీస్‌స్టేషన్‌లో అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఓ దవాఖానలో నర్సింగ్ కోర్సు చేస్తున్న కలవేన ప్రవీణ్, సాయిచరణ్, సాయిరామ్‌తో కలిసి కరీంనగర్ జిల్లా శివారులోని బొమ్మకల్‌లో ఓ రూమ్‌ను అద్దెకు తీసుకున్నారు. భద్రాచలంకు చెందిన అక్షయ్ వద్ద గంజాయిని కొనుగోలు చేసి.. వేములవాడ, సిరిసిల్ల పట్టణాల్లో అధిక ధరకు విక్రయించేవారు. ఈ క్రమంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొత్త చెరువు వద్ద గల శ్మశాన వాటిక గంజాయి విక్రయిస్తున్న పోలీసులకు సమాచారం వచ్చింది. వెంటనే వారు అక్కడికి చేరుకుని సిరిసిల్లకు చెందిన వెంకటేశ్, హైదరాబాద్‌కు చెందిన అక్షయ్, జోసేఫ్‌తోపాటు ప్రవీణ్‌ను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 4.7కిలోల గంజాయి, 30గ్రాముల చాక్లెట్స్, రెండు ద్విచక్రవాహనాలు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. పరారీలో ఉన్న సాయిచరణ్, సాయిరామ్‌ను పట్టుకుంటామని తెలిపారు. సమావేశంలో డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, సీఐ రఘుపతి, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

గంజాయికి బానిసకావద్దు: ఎస్పీ

డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత బానిసై వారి బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణంలోని రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజా యి సేవిస్తూ పట్టుబడిన వారికి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. దేశ భవిష్యత్ నిర్ణయించేది యువతేనని స్పష్టం చేశారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడితే ఆరోగ్యం సమస్యలు తలెత్త డం, అనుకోని నేరాలకు పాల్పడే అవకాశం ఉంటుందన్నారు. నేరాలు చేస్తే ఉద్యోగం రాదని, ఉపాధి అవకాశాల కోసం ఇతర దేశాలకు వెళ్లలేని పరిస్థితి ఉంటుదని చెప్పారు. గంజాయికి అలవాటు పడి మానుకోలేని పరిస్థితి ఉన్నవారి కోసం డీ అడిక్షన్ సెంటర్‌లో సైకాలజిస్ట్, సైకియాట్రిస్ట్ డాక్టర్లతో కౌన్సెలింగ్‌తో పాటు వైద్య సదుపాయాలు అందిస్తున్న ట్లు తెలిపారు. ఇక్కడ డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, సీఐలు రఘుపతి, సదన్‌కుమార్, ఎస్ఐ మల్లే శం, సిబ్బంది ఉన్నారు.

చేప పిల్లలు వెంటనే పంపిణీ చేయాలి

ఎల్లారెడ్డిపేట, జూన్ 28: చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని వెంటనే చేపట్టా లని జిల్లా మత్స్య సహకారం సంఘం సభ్యుడు నిమ్మల బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడా రు. ఏటా పంపిణీ చేసినట్లుగా ఈ ఏడాది కూడా చేప పిల్లలను పంపిణీ చేసి మత్స్యకారులకు అండ గా నిలువాలన్నారు. మిడ్‌మానేర్, అప్పర్ మానేర్ డ్యామ్‌తోపాటు చెరువుల్లో చేప పిల్లలను వెంటనే వదిలిపెట్టాలని కోరారు.

కోడెల సంరక్షణకు కృషి

- ప్రత్యేక దృష్టి సారించిన అధికారులు
- అప్పగింతపై విధివిధానాల ఖరారుకు కలెక్టర్‌తో కమిటీ
- జూలై ఒకటిన సమావేశంలో నిర్ణయించే అవకాశం
- గోశాలలో ₹కోటీ 11లక్షలతో సౌకర్యాలు

రాజన్న ఆలయ కోడెల సంరక్షణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. జనవరి2న కోడెల తరలింపులో అక్రమాలు జరిగినట్లు తేలడం, పర్యవేక్షణ కరువైందని ఇటీవల పత్రికల్లో కథనాలు రావడంతో చర్యలకు ఉపక్రమించారు. కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సందీప్‌కుమార్ ఝూ, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆలయ గోశాలను ఇటీవల సందర్శించారు. కోడెల అప్పగింతపై విధివిధానాలకు జూలై ఒకటో తేదీన ప్రత్యేక కమిటీ సమావేశమై నిబంధనలను రూపొందించనున్నారు.

– వేములవాడ, జూన్ 28

వేములవాడ పట్టణంలోని రాజన్న ఆలయ గోశాల

రాజన్నకు అత్యంత ప్రీతిపాత్రమైనది కోడె మొక్కు. ఏటా సగటున 2400 కోడెలు, 130దాకా గోవులను భక్తులు మొక్కు రూపంలో సమర్పించుకుంటున్నారు. సుమారు రూ.22 కోట్ల ఆదాయం సమకూరుతున్నది. అయితే భక్తులు సమర్పించిన కోడెలను గోశాల ఫెడరేషన్ ద్వారా అనుమతి ఉన్న ఇతర గోశాలలకు అప్పగించేవారు. అయితే గత జనవరి 2న రాజన్న ఆలయం నుంచి తరలిస్తున్న కోడెలను బజరంగ్‌దళ్ సభ్యులు జనగామ జిల్లాలోని స్టేషన్‌ఘనపూర్ వద్ద పట్టుకున్నారు. ఆలయం నుంచి తరలిస్తున్న కోడెలకు, వాహనంలో ఉన్న వాటి లెక్కల్లో తేడా కనిపించింది. దీంతో సదరు గోశాల నిర్వాహకుడిపై పోలీసులు కేసు నమోదు చేయడంతో అక్రమ వ్యవహారం వెలుగు చూసింది. ఈనేపథ్యంలో గోశాలకు అప్పగింత ప్రక్రియను నిలిపివేశారు. ప్రస్తుతం ఆలయ గోశాలలో కేవలం 1430 కోడెలు మాత్రమే ఉన్నాయి.

గోశాలలో సౌకర్యాలు

ఇటీవల రాజన్న ఆలయ గోశాలను సందర్శించిన కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ, ఆది శ్రీనివాస్ ఇక్కడ వసతులు బాగాలేవని అధికారులు, నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అధికారుల ప్రతిపాదనల మేరకు సౌకర్యాల కల్పనకు ₹కోటీ 11లక్షలు కేటాయించారు. అందులో సీసీ ఫ్లోరింగ్ కోసం ₹43లక్షలు, రెండు షెడ్ల నిర్మాణానికి ₹50లక్షలు, డ్రైనేజీల కోసం ₹18లక్షలు వెచ్చించనున్నారు. ప్రధాన రహదారికి అనుగుణంగా ఎత్తు పెంచాలని నిర్ణయించారు. ఈ పనులు కొనసాగుతున్నాయి.

రైతులకే కోడెల అప్పగింత

ఆలయ కోడెలను అప్పగించేందుకు విధివిధానాల రూపొందించేందుకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో ఏర్పాటైన కమిటీ జూలై ఒకటిన సమావేశం కానున్నది. భక్తుల మనో భావాలు దెబ్బతినకుండా, నేరుగా రైతులకే గోశాల నుంచి కోడెలు అందించేలా చర్యలు చేపట్టనున్నది. కమిటీ చైర్మన్‌గా కలెక్టర్, కన్వీనర్‌గా ఆలయ ఈవో, సభ్యులుగా అదనపు కలెక్టర్, ఆర్డీవో వేములవాడ, పశుసంవర్ధక శాఖ జేడీ, జిల్లా వ్యవసాయశాఖ అధికారి, వేములవాడ మున్సిపల్ కమిషనర్, ఎన్జీవో ఆర్గనైజేషన్ నుంచి మన చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు మోటూరి మధుసూదన్‌ను నియమిస్తూ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశారు.

త్వరలోనే అప్పగింత

రాజన్న కోడెల అప్పగింతపై కలెక్టర్ చైర్మన్‌గా ఇటీవలే కమిటీ వేశారు. అప్పగింతలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విధి విధానాలను సోమవారం నిర్వహించనున్న సమావేశంలో ఖరారు చేస్తాం. త్వరలోనే కోడెలను అప్పగింతను ప్రారంభిస్తాం.

– బ్రహ్మన్నగారి శ్రీనివాస్, రాజన్న ఆలయ ఏఈవో

టెండర్లు పిలుస్తాం

తిప్పాపూర్‌లోని రాజన్న ఆలయ గోశాలలో కోడెల సంరక్షణ కోసం మరిన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. ₹కోటీ 11లక్షలతో కావాల్సిన వసతులను ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే సాంకేతికపరమైన అనుమతి వచ్చింది. అతి త్వరలోనే టెండర్లు పిలిచి పనులు పూర్తి చేస్తాం. మట్టిని మాత్రం దాతల సహాయంతో తరలిస్తున్నాం.

– రఘునందన్, రాజన్న ఆలయ డీఈ

మహనీయుడు పీవీ నరసింహారావు

- జిల్లా వ్యాప్తంగా మాజీ ప్రధానికి ఘన నివాళి

సిరిసిల్ల టౌన్: జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సిరిసిల్ల టౌన్/ముస్తాబాద్/ఇల్లంతకుంట/ వేములవాడరూరల్, జూన్ 28: జిల్లా వ్యాప్తంగా దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతిని నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు మాజీ ప్రధానికి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశం కష్టకాలంలో ఉన్న సమయంలో ఆర్థిక సంస్కరణలు అమలు చేసి, దేశాభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు పీవీ నరసింహారావు అని కొనియాడారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు చిత్రపటానికి జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, ఎంపీపీ పడిగెల మానస, నాయకులు కుంబాల మల్లారెడ్డి, మాట్ల మధు, గజభీంకార్ రాజన్న, సురేశ్‌నాయక్, సిఖిందర్, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ముస్తాబాద్, ఇల్లంతకుంట, వేములవాడ రూరల్ మండలాల్లో మాజీ ప్రధాని పీవీ నరసిహారావు జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ శ్రేణులు కేక్‌లు కట్ చేసి.. ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

శృంగేరి శారదాపీఠంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, తనయుడు కార్తీక్

శృంగేరి శారదాపీఠాన్ని దర్శించుకున్న విప్

వేములవాడ, జూన్ 28: కర్ణాటకలోని శృంగేరి శారదాపీఠంలోని శ్రీ శారదామాత అమ్మవారిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కుటుంబ సమేతంగా, వ్యాసోజ్జాల రాధాకృష్ణ శర్మతో కలిసి శుక్రవారం దర్శించున్నారు. అమ్మవారికి సువర్ణ పుష్ప సేవ నిర్వహించారు. అమ్మవారి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. అనంతరం శృంగేరిశారదాపీఠం పీఠాధిపతు లు జగద్గురు విధుశేఖర భారతి స్వాముల వారిని దర్శించుకొని ఆశీర్వాదం పొందారు.

సమాజ సేవ అదృష్టంగా భావించాలి

ఎల్లారెడ్డిపేటలో ప్రమాణ స్వీకారం చేస్తున్న కోట సతీశ్

ఎల్లారెడ్డిపేట, జూన్ 28: సమాజ సేవను తమ అదృష్టంగా భావించాలని లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ పాస్ట్ గవర్నర్ అనంతుల శివప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం సాయిశివ గార్డెన్‌లో క్లబ్ ప్రతినిధులు నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడిగా కోట సతీశ్, కార్యదర్శిగా నాయిని భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా బోయిని మహదేవ్, గొర్రె మల్లేశ్, పెంజర్ల దేవయ్య, కోశాధికారిగా రావుల లింగారెడ్డి, సంయుక్త కార్యదర్శిగా పెంజర్ల శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. కాగా, ట్రస్ట్ సేవల కోసం నూతన అధ్యక్షుడు కోట సతీశ్ లక్ష రూపాయల విరాళం అందించారు. ఇక్కడ క్లబ్ సీనియర్ సభ్యులు నంది కిషన్, ముత్యాల శ్రీనివాస్‌రెడ్డి, పయ్యావుల రామచంద్రం, తదితరులు ఉన్నారు.

వసతులు మంచిగున్నయా!

- వయోవృద్ధాశ్రమాన్ని సందర్శించిన కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ
- వృద్ధులకు ఆప్యాయ పలుకరింపు
- యోగక్షేమాలు, సౌకర్యాలపై ఆరా

వయోవృద్ధాశ్రమంలో వృద్ధుడితో మాట్లాడుతున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ

సిరిసిల్ల రూరల్, జూన్ 28: తంగళ్లపల్లి మండలం మండెపల్లి శివారులోని ప్రభుత్వ వయోవృద్ధాశ్రమాన్ని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వంటగది, స్టోర్‌రూం, డైనింగ్‌హాల్, ఆటలను ఆడుకునే గదిని పర్యవేక్షించారు. స్టోర్‌రూమ్‌లోని అన్ని సరుకులు, ఫ్రిడ్జ్‌లోని ఆహార పదార్థాలను పరిశీలించారు. అనంతరం వృద్ధులను ఆప్యాయంగా పలుకరించారు. యోగ క్షేమాలు, సౌక్యారాలపై ఆరా తీశారు. వృద్ధులు నడిచేందుకు ఉపాధి హామీ నిధులతో వాకింగ్ ట్రాక్ మార్గం వేయాలని అధికారులకు సూచించారు. తర్వాత బద్దెనపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రంలో చిన్నారుల ఎత్తు, బరువును పర్యవేక్షించారు. వంట గదితోపాటు రిజిష్టర్‌ను తనిఖీ చేశారు. 24మంది చిన్నారులు హాజరయ్యారని సంబంధితశాఖ అధికారులు తెలిపారు. అలాగే మండల పరిషత్ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఆయన వెంట జిల్లా సంక్షేమశాఖ అధికారి లక్ష్మీరాజం, సీడీపీవో అలేఖ్య, తదితరులు ఉన్నారు.

తోడేళ్ల దాడిలో దూడల మృతి

కోనరావుపేట, జూన్ 28: తోడేళ్ల దాడిలో రెండు దూడలు మృతిచెందిన ఘటన ధర్మారం గ్రామంలో చోటుచేసుకున్నది. కోమిటి రెడ్డి లచ్చిరెడ్డి గ్రామ శివారులోని తన వ్యవసాయ క్షేత్రంలో రోజువారీ మాదిరిగానే పశువులను కట్టేశాడు. ఈ క్రమంలో లేగ దూడ, దుడ్డెపై తోడేళ్లు దాడి చేయడంతో మృతిచెందాయి. ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వగా, వారు అక్కడికి చేరుకుని దూడలు మృతిచెందిన తీరును పరిశీలించా రు. రెండు దూడల మృతి నష్టం జరిగిందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరా డు. బాధిత రైతుకు పరిహారం అందించేలా చూస్తామని అధికారులు వెల్లడించారు.

వైద్యుల నిరసన

జిల్లా దవాఖానలో నిరసన తెలుపుతున్న ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది

సిరిసిల్ల టౌన్, జూన్ 29: ప్రభుత్వ వైద్యులపై ఇతర శాఖల అధికారుల పర్యవేక్షణను వ్యతిరేకిస్తూ శుక్రవారం జిల్లా దవాఖానలో పని చేస్తున్న వైద్యులు, సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నలగొండ ప్రభుత్వ దవాఖానలో కలెక్టర్ ఇతర శాఖకు సంబంధించిన వారిని పర్యవేక్షకులుగా ఏర్పాటు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఇక్కడ వైద్యులు సంతోష్, విజయ్, తదితరులున్నారు.

అత్తగారింటి ఎదుట కోడలి నిరసన

వేములవాడ రూరల్, జూన్ 28: మారుపాక గ్రామానికి చెందిన బూర గీతాంజలి తన మామ అమ్మిన ఇంటి ముందు కూర్చొని నిరసన వ్యక్తం చేసింది. బాధితురాలు గీతాంజలి తెలిపిన వివరాల ప్రకారం.. గీతాంజలికి అదే గ్రామానికి చెందిన రాజుతో వివాహం కాగా, వీరికి కొడుకు ఐదేండ్ల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో రాజు మృతిచెందగా, గీతాంజలి అప్పటి నుంచి తన తల్లితండ్రుల వద్ద ఉంటుంది. అప్పులు ఎక్కువగా ఉండడంతో రాజు తల్లితండ్రులు రెండు నెలల క్రితం ఇంటిని అమ్మేశారు. తనకు తెలియకుండా ఇల్లును ఎలా అమ్ముతారంటూ శుక్రవారం గీతాంజలి సదరు ఇంటి ముందు నిరసన తెలిపింది. కాగా, ఈ విషయమై ఇరువురిపై కేసులు నమోదు కావడంతోపాటు నోటీసులు జారీ చేశారు.

రోడ్డు పక్కనే చెట్ల కొమ్మలు

- ఇష్టారీతిన పడేసిన సెస్ అధికారులు
- ఇబ్బందిపడుతున్న వాహనదారులు

కందికట్కూర్–వంతడుపుల ప్రధాన రోడ్డుపై ఉన్న చెట్ల కొమ్మలు

సమృద్ధిగా వర్షాలు పడాలని హరితహారంలో భాగంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటించింది. ప్రస్తుతం అవి ఏపుగా పెరిగాయి. సదరు చెట్ల కొమ్మలు రోడ్డుపైకి రావడంతోపాటు విద్యుత్ తీగలకు తగులుతున్నాయని సెస్ అధికారులు, సిబ్బంది చెట్ల కొమ్మలను ఇష్టారీతిన నరికివేసి రోడ్డు పక్కన పడేశారు. దీంతో కందికట్కూర్– వంతడుపుల ప్రధాన రహదారిపై వెళ్లేందుకు నిత్యం ఇబ్బంది పడుతున్నామని వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

- ఇల్లంతకుంట, జూన్ 28

ది కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్-కరీంనగర్
తేది: 31-03-2024 నాటికి ఆస్తుల- అప్పుల పట్టిక మరియు లాభ -నష్టముల పట్టిక

అప్పులు	31.03.2024	31.03.2023	ఆస్తులు	31.03.2024	31.03.2023
వాటా ధనము	1886875047.00	1575534241.00	నగదు నిల్వలు	675334477.00	720647304.00
రిజర్వులు	1479791829.00	1066838331.00	బ్యాంకులలో నిల్వలు	894795170.00	387390364.00
డిపాజిట్లు	25289068079.00	22826192192.00	పెట్టుబడులు	9146222723.00	9062731252.00
బారోయింగ్స్	19459623618.00	16124743509.00	అప్పులు	39719323400.00	33423876466.00
ప్రొవిజన్స్ & ఇతర చెల్లింపులు	2042376678.00	1884972882.00	స్థిరాస్తులు	312140351.00	214864716.00
చెల్లించవలసిన వడ్డీ	737955862.00	493862823.00	ఇతర ఆస్తులు	416369546.00	395946996.00
నిఖర లాభం	538919241.00	325791276.00	రావలసిన వడ్డీ	246628478.00	109971512.00
డెఫర్డ్ టాక్స్	--	17493355.00	డెఫర్డ్ టాక్స్	23796209.00	--
మొత్తము	51434610354.00	44315428610.00	మొత్తము	51434610354.00	44315428610.00

నష్టములు			లాభములు		
డిపాజిట్ల పై చెల్లించిన వడ్డీ	1263919495.00	1114051984.00	అప్పుల పై వచ్చిన వడ్డీ	3466300156.00	2684813064.00
ఋణములు పై చెల్లించిన వడ్డీ	1037067835.00	640425584.00	పెట్టుబడుల పై వచ్చిన వడ్డీ	563742762.00	460357789.00
జీతభత్యములు	534427826.00	438741452.00	వాటాల పై వచ్చిన డివిదెండు	36624178.00	30242877.00
ఫిక్స్‌డ్ ఆసెట్స్ పై తరుగుదల	28511051.00	37513718.21	ఇతరములు	138443413.00	122705830.00
పెట్టుబడులపై తరుగుదల	11055168.00	10905500.79	డెఫర్డ్ టాక్స్	41289563.00	--
ప్రొవిజన్ చేయబడినవి	525500000.00	402647403.00	గత సం॥ ఇన్‌కం	63575076.00	--
ఇన్‌కం టాక్స్ చెల్లించినవి	178754190.00	143970000.00			
డెఫర్డ్ టాక్స్	--	37414318.00			
ఇతరములు	191820342.00	146658324.00			
ప్రస్తావన సం॥లో లాభము	538919241.00	325791276.00			
మొత్తము	4309975148.00	3298119560.00	మొత్తము	4309975148.00	3298119560.00

1) % Net worth to Total Assets : 7.70 %, 2) CRAR : 11.27 %, 3) % Of NPA:0.73 %, 4) % of Net NPA: 0 %, 5) Audit Classification : "A"

To
The Members,
The Karimnagar District Co-operative Central Bank Limited
Report on the Audit of the Financial Statements

INDEPENDENT AUDITOR'S REPORT

Opinion
We have Audited the Financial Statements of The Karimnagar District Co-operative Central Bank Limited as at 31stMarch 2024, which comprise the Balance Sheet as at 31st March 2024, and the Statement of Profit and Loss for the year then ended, and Notes to the Financial Statements, including a summary of Significant Accounting Policies and other explanatory information in which are included Returns of Head Office, its Departments and 71 Branches. Which are consolidated in these Financial Statements. The Branches Audited by us have been selected in accordance with the guidelines issued to the Bank by NABARD.
In our opinion and to the best of our information and according to the explanations given to us, the aforesaid Financial Statements together with Notes thereon give the information required by the Banking Regulation Act,1949 and the rules made thereunder, the guidelines issued by the Reserve Bank of India and the guidelines issued by the National Bank for Agricultural and Rural Development, the Registrar of Cooperative Societies under the Co-operative Societies Act, 1912 in the manner so required and give a true and fair view in conformity with the accounting principles generally accepted in India.
In the case of the Balance Sheet, state of affairs of the Bank read with the notes thereon as at 31st March, 2024.
In the case of Profit and Loss Account, read with the notes thereon for the year ended on that date.
Basis for Opinion
We conducted our Audit in accordance with the Standards on Auditing (SAs) issued by Institute of Chartered Accountants of India (ICAI). Our responsibilities under those Standards are further described in the Auditor's Responsibilities for the Audit of the Financial Statements section of our Report. We are independent of the Bank in accordance with the Code of Ethics issued by the ICAI together with ethical requirements that are relevant to our Audit of the Financial Statements under the provisions of the Banking Regulations Act, 1949 and the Rules made thereunder and we have fulfilled our other ethical responsibilities in accordance with these requirements and the Code of Ethics. We believe that the audit evidence we have obtained is sufficient and appropriate to provide a basis for our opinion.
Information Other than the Financial Statements and Auditor's Report thereon
The Bank's Board of Directors is responsible for the preparation of other information. The other information comprises the information included in the Board of Directors Report including other explanatory information, but does not include Financial Statements and our Auditor's Report thereon. The Report of the Board of Directors is expected to be made available to us after the date of this Auditor's Report.
Our opinion on the Financial Statements does not cover the other information and we do not express any form of assurance conclusion thereon.
In connection with our Audit of the Financial Statements, our responsibility is to read the other information and, in doing so, consider whether the other information is materially inconsistent with the Financial Statements or our knowledge obtained in the Audit or otherwise appears to be materially misstated.
When we read the Report of Board of Directors including other explanatory information, if we conclude that there is a material misstatement therein, we are required to communicate the matter to those charged with governance and the members in the Annual General Meeting.
Responsibilities of Management and those charged with governance for the Financial Statements
Management is responsible for the preparation of these Financial Statements that give true and fair view of the financial position, financial performance of the Bank in accordance with accounting principles generally accepted in India including the Accounting Standards issued by the Institute of Chartered Accountants of India (ICAI) provisions of the Banking Regulations Act, 1949, the guidelines and circulars issued by the Reserve Bank of India and the guidelines and circulars issued by the National Bank for Agricultural and Rural Development, the Registrar of Cooperative Societies under the Co-operative Societies Act, 1912 from time to time. This responsibility also includes maintenance of adequate records in accordance with the provisions of the Acts for safeguarding of assets of the Bank and for preventing detecting frauds and other irregularities; selection and application of appropriate accounting policies; making judgments and estimates that are reasonable and prudent; and design, implementation and maintenance of adequate internal financial controls, that were operating effectively for ensuring the accuracy and completeness of the accounting records, relevant to the preparation and presentation of the Financial statements that give true and fair view and free from material misstatement, whether due to fraud or error.
In preparing the Financial Statements, management is responsible for assessing the Bank's ability to continue as a going concern, disclosing, as applicable, matters related to going concern basis of accounting unless management either intends to liquidate the Bank or to cease operations, or has no realistic alternative but to do so.
The Boards of Directors are responsible for overseeing the Bank's Financial Reporting process.
Auditor's Responsibilities for the Audit of the Financial Statements
Our objectives are to obtain reasonable assurance about whether the Financial Statements as a whole are free from material misstatement, whether due to fraud or error, and to issue an Auditor's Report that includes our opinion. Reasonable assurance is a high level of assurance, but is not a guarantee that an Audit conducted in accordance with SAs will always detect a material misstatement when it exists. Misstatements can arise from fraud or error and are considered material if, individually or in the aggregate, they could reasonably be expected to influence the economic decisions of users taken on the basis of these Financial Statements.
As part of an Audit in accordance with SAs, we exercise professional judgment and maintain professional skepticism throughout the audit. We also:
• Identify and assess the risks of material misstatement of the financial statements, whether due to fraud or error, design and perform audit procedures responsive to those risks, and obtain audit evidence that is sufficient and appropriate to provide a basis for our opinion. The risk of not detecting a material misstatement resulting from fraud is higher than for one resulting from error, as fraud may involve collusion, forgery, intentional omissions, misrepresentations, or the override of internal control.
• Obtain an understanding of internal control relevant to the Audit in order to design audit procedures that are appropriate in the circumstances, but not for the purpose of expressing an opinion on the effectiveness of the Bank's internal control.
• Evaluate the appropriateness of accounting policies used and the reasonableness of accounting estimates and related disclosures made by management.
• Conclude on the appropriateness of management's use of the going concern basis of accounting and, based on the audit evidence obtained, whether a material uncertainty exists related to events or conditions that may cast significant doubt on the Bank's ability to continue as a going concern. If we conclude that a material uncertainty exists, we are required to draw attention in our auditor's report to the related disclosures in the financial statements or, if such disclosures are inadequate, to modify our opinion. Our conclusions are based on the audit evidence obtained up to the date of our Auditor's Report. However, future events or conditions may cause the Corporation to cease to continue as a going concern.
• Evaluate the overall presentation, structure and content of the financial statements, including the disclosures, and whether the financial statements represent the underlying transactions and events in a manner that achieves fair presentation.
We communicate with those charged with governance regarding, among other matters, the planned scope and timing of the audit and significant audit findings, including any significant deficiencies in internal control that we identify during our audit.
We also provide those charged with governance with a statement that we have complied with relevant ethical requirements regarding independence and to communicate with them all relationships and other matters that may reasonably be thought to bear on our independence and where applicable, related safeguards.
Report on Other Legal and Regulatory Requirements
We have obtained all the information and explanations, which to the best of our knowledge and belief were necessary for the purpose of our Audit and have found to be satisfactory;
In our opinion, proper books of account as required by law have been kept by the bank so far as it appears from our examination of those books and proper Returns adequate for the Purposes of our Audit have been received from the Branches not visited by us.
The transactions of the Bank which came to our notice have been within the powers of the bank.
The Balance Sheet and the Profit and Loss Account dealt with by this report, are in agreement with the books of Account and the returns.
The Balance Sheet and the Profit and Loss Account have been drawn up in Forms A and B respectively of the Third Schedule to the Banking Regulation Act, 1949.
The Accounting Standards adopted by the Bank are consistent with those laid down by accounting principles generally accepted in India so far as applicable to banks.
In our opinion the Balance sheet and Profit and Loss Account comply with the applicable Accounting Standards.

Place : Karimnagar
Date : 25-05-2024

సం/- యస్.వి.రావు అసోసియేట్స్ (చార్టెడ్ అకౌంటెంట్)
FRN:003152S
సం/- శ్రీ ఎస్. సత్యనారాయణ రావు, ముఖ్యకార్యనిర్వాహణాధికారి
సం/- శ్రీ పుల్లుడి మోహన్‌రెడ్డి, చైర్మన్
సం/- శ్రీ పింగళ రమేష్, వైస్ చైర్మన్
సం/- శ్రీ కొండూరు రవీందర్‌రావు, ఉపాధ్యక్షులు
అధ్యక్షులు

జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి

సిరిసిల్ల టౌన్, జూన్ 28: కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ కోసం వెంటనే జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన వెంటనే జాబ్ క్యా లెండర్‌ను విడుదల చేస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిపోయిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడుస్తున్నా.. ఇప్పటి వరకు జాబ్ క్యాలెండర్ విడుద